క్లుప్తంగా

వరి పంటకు సస్యరక్షణ చర్యలు చేపట్టండి

లింగాల: వరి పంటకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని ఏఓ నాగార్జునరెడ్డి రైతులకు సూచించారు. మండలంలోని మగ్దూంపూర్ శివారులో సాగు చేసిన వరి పంటను మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సస్యరక్షణ చర్యల గురించి రైతులకు అవగాహన కల్పించారు.

విద్యార్థినికి ఆర్థికసాయం

కొల్లాపూర్: మండలంలోని మాచినేనిపల్లి గ్రామానికి చెందిన విద్యార్థిని ఎల్.మేఘనకు చదువు ఖర్చుల నిమిత్తం క్లాస్‌మేట్ క్లబ్ సభ్యులు రూ.10 వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. క్లాస్‌మేట్ క్లబ్ రెవెన్యూ డివిజన్ అధ్యక్షులు పతంజలి శంకర్‌గౌడ్, సభ్యులు కాశీపురం మహేష్, సోమిశెట్టి రాంప్రసాద్ తదితరులున్నారు.

కోడేరు: మండలంలోని నాగులపల్లికి చెందిన ఈదన్న అనారోగ్యంతో మృతి చెందడంతో కాంగ్రెస్ టీపీసీసీ సభ్యుడు చింతలపల్లి జగదీశ్వర్‌రావు, వీరపాగ కిరణ్‌కుమార్, మాజీ సర్పంచ్ పిట్టల రాములు పరామర్శించారు. అనంతరం రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు.

తాడూరు: మండల కేంద్రంలో సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త పోలెమోని వెంకటయ్య తల్లి లక్ష్మమ్మ(60) అనారోగ్యంతో మృతి చెందింది. మంగళవారం కాంగ్రెస్ నాయకుడు కూచకుళ్ల రాజేష్‌రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.10వేలు ఆర్థిక సాయం అందజేశారు.

మైక్‌సెట్ వితరణ

కల్వకుర్తిరూరల్: మండలంలోని మార్చాల గణపతి మండపానికి చెన్నయ్యగౌడ్ జ్ఞాపకార్థం కుమారులు రామకృష్ణగౌడ్, నరేష్‌గౌడ్‌లు మైక్‌సెట్‌ను వితరణ చేశారు.

కృష్ణాజలాల కలశాల పంపిణీ



కల్వకుర్తిరూరల్: రెండు రోజుల కిందట సీఎం కేసీఆర్ పాలమూరు రంగారెడ్డి పథకాన్ని ప్రారంభించిన సందర్భంగా కృష్ణాజలాలను నింపిన కలశాలను ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులకు మంగళవారం ఎంపీడీఓ ఆంజనేయులు అందజేశారు. కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ రమేష్, పంచాయతీ కార్యదర్శులు అబిజిత్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో మొల్గర సర్పంచ్ మృతి



ఉప్పునుంతల: మండలంలోని మొల్గర సర్పంచ్ ఉల్పర శ్రీనివాసులు (45) సోమవారం మధ్యాహ్నం గుండెపోటుతో మరణించాడు. మృతుడికి భార్య ఎల్లమ్మతోపాటు ఒక కుమారుడు ఉన్నారు. ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ గ్రామానికి చేరుకొని సర్పంచ్ మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. జడ్పీటీసీ అనంతప్రతాప్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ సత్తు భూపాల్‌రావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

గొర్రెల పంపిణీలో అవకతవకలు

పెద్దకొత్తపల్లి: గొర్రెల యూనిట్ల పంపిణీలో అవతవకలు జరిగాయని పశువైద్యశాల ఎదుట గొల్ల కురుమలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీపీ సూర్యప్రతాప్‌గౌడ్ మాట్లాడుతూ పట్టణానికి చెందిన కుర్వయాదవులకు ఒక్కొక్క కాపరికి 16 గొర్రెలు మాత్రమే ఇచ్చారన్నారు. పశువైద్యాధికారి మధు నిబంధన ప్రకారం 20 గొర్రెలు, ఒక పొట్టేలు అందజేస్తామని వారికి హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. అనంతరం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ దండు నర్సింహ, ఎంపీటీసీ రవికుమార్, విష్ణు, బాలస్వామి, మధు, పర్వతాలు, కురుమయ్య, నర్సింహ, మల్లయ్య, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో బీఎస్పీదే అధికారం

పెద్దకొత్తపల్లి: వచ్చే శాసన సభ ఎన్నికల్లో బీఎస్పీ అధికారంలోకి వస్తుందని ఆ పార్టీ అసెంబ్లీ అధ్యక్షుడు మునిస్వామి ఆశాభావం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో మంగళవారం రాత్రి ఆ పార్టీ ఆధ్వర్యంలో ధూందాం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు 70 సీట్లు కేటాయించిన ఏకైక పార్టీ బీఎస్పీ అని పేర్కొన్నారు. కార్యక్రమంలో మధుసూదన్, మండల అధ్యక్షులు విష్ణు, సరస్వతి, రాష్ట్ర మైనార్టీ కన్వీనర్ శెట్టి, బంగారయ్య, శివ, నాగరాజు, హనుమంతు, భాస్కర్, కురుమయ్య, మధు, శంకర్, నందీశ్వర్, కృష్ణ పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలపై సమీక్ష

చారకొండ: మండల కేంద్రంలో మంగళవారం పంచాయతీ కారదర్శులతో మంగళవారం ఆయా గ్రామాల అభివృద్ధి, ప్రభుత్వ పథకాలపై ఎంపీడీఓ జయసుధ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ నూతన గ్రామ పంచాయతీ కార్యాలయాల నిర్మాణాలకు నిధులు మంజూరయ్యాయన్నారు. నిర్మాణాలు వెంటనే చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.


అచ్చంపేటలో..


నాగర్‌కర్నూల్ రామ్‌నగర్ కాలనీలో


చారకొండలో


ఉప్పునుంతలలో..


బల్మూర్ మండలం గోదల్‌లో


కొల్లాపూర్‌లో పూజల్లో ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డి తదితరులు


కల్వకుర్తిలో


అమ్రాబాద్ అమరేశ్వరాలయంలో


మన్ననూర్‌లో..


కల్వకుర్తిలో..


లింగాలలో..


తాడూరులో


వెల్దండలో


పెద్దకొత్తపల్లి బస్టాండ్‌లో


పెంట్లవెల్లి మంచాలకట్టలో


అచ్చంపేటలో


అచ్చంపేటలో

జై జై గణేశా

కందనూలు: జిల్లా వ్యాప్తంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు మంగళవారం భక్తిశ్రద్ధలతో కొనసాగాయి. నాగర్‌కర్నూల్ కల్వకుర్తి, అచ్చంపేట, కొల్లాపూర్ పట్టణాలతో పాటు పలు మండల కేంద్రాలు, గ్రామాలలో వాడవాడలలో ఏకదంతుడి విగ్రహాలను ప్రతిష్ఠించారు. బొజ్జగణపయ్యకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ పార్టీల నాయకులు, మహిళలు తొలిపూజకు హాజరయ్యారు. వివిధ ఆకృతుల్లో ఏర్పాటు చేసిన మండపాలు ఆకట్టుకున్నాయి.

కల్వకుర్తిరూరల్: వినాయక విగ్రహ దాత బాలస్వామిగౌడ్‌ను సన్మానించారు.

కల్వకుర్తి టౌన్: వినాయక మండపాల వద్ద భక్తి పాటలు మార్మోగాయి. మహిళలు కోలాటాలు, బతుకమ్మలు ఆడారు.

కొల్లాపూర్: పట్టణంలో ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డి దంపతులు వినాయకుడికి ప్రత్యేక పూజలు చేశారు. బీజేపీ కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎల్లేని సుధాకర్‌రావు దంపతులు హాజరయ్యారు.

లింగాల: మండల కేంద్రంలోని 13వ వార్డులో 13 ఫీట్ల మట్టి వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేశారు.

అమ్రాబాద్: మండల కేంద్రంతో పాటు పదర మండలంలో మండపాల వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

పెద్దకొత్తపల్లి: మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాలలో ఏర్పాటు చేసిన వినాయక ప్రతిమలు, మండపాలు ఆకట్టుకున్నాయి.

బల్మూర్: వీధివీధిలో ఏకదంతుడికి పూజలు చేసి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

ఉప్పునుంతల: గ్రామాల్లో యువజన సంఘాలు, విద్యార్థుల ఆధ్వర్యంలో మండపాలను ఆకర్షనీయంగా తీర్చిదిద్దారు.

అచ్చంపేట రూరల్: పట్టణంలో మట్టి వినాయకుడి ప్రతిమకు చిన్నారులు పూజలు చేశారు.

అచ్చంపేట: పట్టణంలోని వెంకటేశ్వర కాలనీలో శాలివాహన యువజన సంఘం ఆధ్వర్యంలో మండపం చంద్రలోకం లొకేషన్ ఏర్పాటు చేసి విక్రమ్ ల్యాండర్ నుంచి ప్రజ్ఞాన్ రోవర్ దిగుతున్నట్లు వినాయక విగ్రహం వస్తుండటం భక్తులను ఆకర్షిస్తోంది. అలాగే ఇందిరానగర్‌లో సెక్రెటరియేట్ ఆకారంలో మండపం ఆకట్టుకుంది. యువజన సంఘాలు, భక్త మండలి, వర్తక, వ్యాపార, యువకులు, వివిధ పార్టీల ఆధ్వర్యంలో గణనాథులను ప్రతిష్ఠించారు.

తాడూరు: మండల కేంద్రంలో చెన్నకేశవ ఆలయ ఆవరణలో ప్రతిష్ఠించిన వినాయకుడికి జెడ్పీటీసీ దంపతులు రోహిణీగోవర్ధన్‌రెడ్డిలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

దోమలపెంట: ఈగలపెంట జెన్‌కో కాలనీ విద్యుత్ కళాభారతి ప్రాంగణంలో మట్టి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. భూగర్భ కేంద్రం సీఈ సూర్యానారాయణ, ఎస్ఈలు ఆదినారాయణ, రవీంద్రకుమార్, ఈఈ రమేష్ దంపతులు పూజలో పాల్గొన్నారు. పాల్గొన్నారు.

మన్ననూర్: మట్టి గణపతులనే పూజించాలని విశ్వహిందు పరిషత్ జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటరమణ, ఆర్యవైశ్య సంఘం నాయకులు సత్యానారాయణ, రమేష్ కోరారు. మట్టి వినాయకులను ఉచితంగా అందజేశారు.

బిజినేపల్లి: మండల కేంద్రంతో తిమ్మాజీపేట మండల వ్యాప్తంగా వినాయక విగ్రహాలు కొలువుదీరాయి. నందివడ్డెమాన్ గ్రామంలోని శనైశ్వరాలయం వద్ద ఉన్న గణపతికి అభిషేకాలు నిర్వహించారు.

వెల్దండ: మండల కేంద్రంతో పాటు పల్లెల్లో ఏర్పాటు చేసిన వినాయకులను గ్రామాల ప్రజలు తిలకించారు.

చారకొండ: మండలంలో గణేషుడి మండల వద్ద భక్తి గీతాలను ఆలపించారు.

పెంట్లవెల్లి: మండలంలోని పలు మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

బాల్య వివాహాలపై అవగాహన



తెలకపల్లి: బాల్య వివాహాలను నిర్మూలిద్దామని కోనేరు స్వచ్ఛంద సంస్థ ఆర్గనైజర్ ఎస్ సునీత అన్నారు. మంగళవారం మండలంలోని గౌరారంలో బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు.బాల్య వివాహాలు చేస్తునట్లు సమాచారం తెలిస్తే 1098 కి సమాచారం ఇవ్వాలన్నారు. ఆగస్ట్ 22న గ్రామానికి చెందిన ఇద్దరు బాలికలు తప్పిపోయిన ఘటనపై అధికారులు స్పందించాలన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి లక్ష్మి, ముత్యాలమ్మ, వెంకటయ్య, రహమాతుల్లా, జహంగీర్, శ్రీనివాసులు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల ధర్నా

కొల్లాపూర్: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా మంగళవారం సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఈశ్వర్ మాట్లాడారు. కార్మికులకు నెలకు రూ.26 వేల వేతనం చెల్లించాలన్నారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని మున్సిపల్ కార్యాలయంలో అందించారు. వెంకటరమణ, ప్రసాద్, రమణ, రాము, ఈశ్వర్, భగవాన్, కురుమయ్య, జాఫర్, బాలస్వామి తదితరులున్నారు.

పరామర్శ

తెలకపల్లి: మండలంలోని రాకొండ ప్రభుత్వ పాఠశాల మధ్యాహ్న భోజన కార్మికురాలు రాసాల సువర్ణ ఇటీవల గుండెపోటుతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మారేడు శివశంకర్ మంగళవారం బాధిత కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ నెల 20వ తేదీ నుంచి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరవధిక సమ్మె చేపడుతున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కార్యదర్శి చిన్నపాగ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్‌లో నమోదు తప్పనిసరి

కల్వకుర్తి టౌన్: పట్టణంతో పాటుగా మండలంలోని గ్రామాలలో ప్రతిష్ఠించిన వినాయక మండపాల నిర్వాహకులు విధిగా వారి వివరాలను పోలీస్‌శాఖ రూపొందించిన పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని ఎస్ఐ రమేష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఎస్ఈకి వినతి

కొల్లాపూర్: కార్పెంటర్లకు క్యాటగిరి-4 విద్యుత్ మీటర్లు కేటాయించాలని కోరుతూ కొల్లాపూర్ పట్టణానికి చెందిన కార్పెంటర్లు మంగళవారం జిల్లా కేంద్రంలోని విద్యుత్‌శాఖ ఎస్ఈ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. క్యాటగిరీ-2 మీటర్ల కారణంగా అధిక మొత్తంలో బిల్లులు వస్తున్నాయని వారు వివరించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ పసుపుల కృష్ణ, కోఆప్షన్ సభ్యులు రుక్నుద్దీన్, కార్పెంటర్ల సంఘం నాయకులు అబ్దుల్లా, షాకీర్‌పాష, నయూమ్, కొండలు, వెంకటేష్ తదితరులున్నారు.

నర్సరీల పరిశీలన



వెల్దండ: మండలంలోని ఆయా గ్రామాల్లో నాటిన హరితహర మొక్కలను రక్షించుకోవాలని ఎంపీడీఓ శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని బైరాపూర్, అజిలాపూర్ గ్రామల్లో ఆయన నర్సరీలను పరిశీలించారు. రోడ్లకు ఇరువైపులా నాటిన మొక్కలకు కంచెలను ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో ఏపీఓ ఈశ్వర్, ఆయా గ్రామాల కార్యదర్శులు ఉన్నారు.

నేటి నుంచి మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మె



నాగర్‌కర్నూల్‌రూరల్: సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం నుంచి మధ్యాహ్న భోజనం కార్మకులు నిరవధిక సమ్మె చేపట్టనున్నారు. ఇందులో భాగంగా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మారేడు శివశంకర్ ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ శివశంకర్‌కు వినతిపత్రం అందించారు. అనంతరం సమ్మె నోటీస్ అందజేశారు. అంతకుముందు కలెక్టరేట్ ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో చిన్నపాగ శ్రీనివాసులు, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదరిశ పోదిల రామయ్య, జయమ్మ, అలివేల, గౌసియా, వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

బంగారు తెలంగాణ కాంగ్రెస్‌తోనే సాధ్యం


పెద్దకార్పములలో ర్యాలీగా వెళ్తున్న నాయకులు


అచ్చంపేట మండలం పులిజాలలో

అచ్చంపేట రూరల్: బంగారు తెలంగాణ కాంగ్రెస్‌తోనే సాధ్యమని ఉత్తరాఖండ్ పీసీసీ అధ్యక్షుడు, సీడబ్ల్యూసీ సభ్యుడు కరణ్‌మహరా, డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. సోమవారం అచ్చంపేట మండలం పులిజాలలో ప్రజల వద్దకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమం నిర్వహించారు. తుక్కుగూడలో జరిగిన సభలో సోనియాగాంధీ ప్రకటించిన సంక్షేమ పథకాల గ్యారెంటీ కార్డులతో ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలను నెరవేరుస్తామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి: మండలంలోని పెద్దకార్పాములలో సీడబ్ల్యూసీ నాయకుడు దేవేందర్‌యాదవ్ ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు జగదీశ్వర్‌రావు, కృష్ణారావులు పార్టీ అమలు చేయనున్న ఆరు గ్యారంటీ పథకాలకు సంబంధించిన కార్డుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. అనంతరం గ్రామస్తులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. రాష్ట్ర మహిళా కార్యదర్శి తిరుపతమ్మ, యువజన కార్యదర్శి భాస్కర్‌గౌడ్, కొల్లాపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాము యాదవ్, ఎంపీపీ ప్రతాప్‌గౌడ్, కృష్ణయ్య, విష్ణువర్ధన్‌రెడ్డి, విష్ణు, చిన్నయ్య, రవి పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి సెమినార్‌కు విద్యార్థి వైష్ణవి ఎంపిక

కందనూలు: జిల్లా కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్‌లో సోమవారం నిర్వహించిన జిల్లా స్థాయి సెమినార్‌లో పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థి వైష్ణవి ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైంది. నోడల్ అధికారి కుర్మయ్య విద్యార్థినిని అభినందించారు.

విద్యుత్ చౌర్యంపై కేసులు నమోదు

వెల్దండ: మండలంలోని ఆయా గ్రామాల్లో మంగళవారం విద్యుత్ అధికారులు ప్రత్యేక తనిఖీలు చేశారు. మండలంలోని ఆయా గ్రామాల్లో కల్వకుర్తి, అచ్చంపేట నియోజక వర్గాలకు చెందిన ప్రత్యేక విద్యుత్ అధికారులు బృందాలుగా ఏర్పడి అక్రమంగా విద్యుత్ వినియోగిస్తున్న మొత్తం 30మంది కేసులు నమోదు అయ్యినట్లు ఏఈ సూర్యం పేర్కొన్నారు. వినియోదారులందరు విద్యుత్ మీటర్లను బిగించుకోవాలన్నారు. ఏడీలు, ఏఈలు, విద్యుత్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఎస్పీకి జర్నలిస్టుల ఫిర్యాదు

నాగర్‌కర్నూల్ క్రైం: జర్నలిస్టులపై జిల్లా పోలీసులు దురుసుగా ప్రవర్తిస్తున్నారని ఆరోపిస్తూ మంగళవారం ఎస్పీ కే మనోహర్‌కు జర్నలిస్టులు ఫిర్యాదు చేశారు. ఈ నెల 14న ఈనెల నాగర్ కర్నూల్ మండలం కుమ్మెరలో పాలమూరు రంగారెడ్డి భూ నిర్వాసితుడు ఆత్మహత్యకు పాల్పడ్డ సంఘటనను నిరసిస్తూ బీజేపీ చేస్తున్న ఆందోళనను వార్త కవరేజ్ చేస్తున్న జర్నలిస్టు సహదేవుడుపై నాగర్ కర్నూల్, బిజినేపల్లి ఎస్ఐలు దాడి చేశారని వివరించారు. ఎస్ఐలపై చర్య తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

ఓబీసీల వాటా పెంచాలి

కల్వకుర్తిరూరల్: కేంద్ర ప్రభుత్వం ఓబీసీల వాటా తేల్చాకే మహిళా బిల్లు తీసుకురావాలని బీసీ సబ్ ప్లాన్ సాధన కమిటీ నియోజకవర్గ అధ్యక్షుడు రాజేందర్ మంగళవారం ఓ ప్రకటనలో కోరారు. మహిళా బిల్లును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని పేర్కొన్నారు. దీంతో బీసీలకు అన్యాయం జరుగుతుందని వివరించారు.

ప్రధానోపాధ్యాయుడికి సన్మానం

తెలకపల్లి: మండలంలోని గౌరెడ్డిపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఇన్‌చార్జ్ ఎంఈఓగా విధులు నిర్వహిస్తున్న చంద్రుడు వెల్దండ మండలంలోని పెద్దాపూర్ ఉన్నత పాఠశాలకు బదిలీ అయ్యాడు. ఈ సందర్భంగా మంగళవారం పాఠశాలలో హెచ్‌ఎం చంద్రుడిని సన్మానించారు.

వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి

నాగర్‌కర్నూల్‌రూరల్: ప్రస్తుతం నిర్వహిస్తున్న పార్లమెంట్ సమావేశాలల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని మంగి విజయ్ డిమాండ్ చేశారు. స్థానిక పాత కలెక్టర్ కార్యాలయం ఆవరణలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరహార దీక్షల ఆయన పాల్గొని మాట్లాడారు.నాయకులు దశరథం, సైయ్యద్, జంగయ్య, చెన్నయ్య, జెక్కరాజు, వెంకటయ్య, నరేందర్, నాగన్న, కృష్ణయ్య, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

అచ్చంపేట రూరల్: ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు సోట కాశీం డిమాండ్ చేశారు. మంగళవారం అచ్చంపేటలోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద రిలే నిరాహార దీక్ష ప్రారంభించారు. మహేష్, వంశీ పాల్గొన్నారు.

ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



అచ్చంపేట రూరల్: పార్లమెంట్‌లో మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టడంతో మంగళవారం ప్రధాని చిత్రపటానికి పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తాలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దేవని సతీష్‌మాదిగ ఆధ్వర్యంలో పాలాభిషేకం, పుష్పాభిషేకం చేశారు. కార్యక్రమంలో నాయకులు రేణయ్య, బాలాజీ, తేజస్విని, మహేశ్వరి, రవీందర్, చందులాల్, దేవెందర్‌రెడ్డి, ప్రభాకర్, భరత్‌చారి, శివాజీ, నరేష్, అఖిలేష్ పాల్గొన్నారు.

ఆయిల్‌ఫాం సాగుకు దరఖాస్తుల ఆహ్వానం

కొల్లాపూర్: యాసంగి సీజన్‌లో ఆయిల్ ఫాం సాగు కోసం రైతుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తునట్లు ఉద్యానశాఖ అధికారి లక్ష్మణ్ మంగళవారం ఓ ప్రకటనలో కోరారు. రైతులు పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్‌కార్డు, పాన్‌కార్డు, బ్యాంకు అకౌంట్ జిరాక్స్ పత్రాలు మూడు సెట్లు ఉద్యానశాఖ కార్యాలయంలో అందజేయాలని పేర్కొన్నారు. వివరాలకు సెల్ నెం.7997725185ను సంప్రదించాలని తెలిపారు.

సమ్మె నోటీస్ అందజేత



ఆశవర్కర్ల సమస్యలు పరిష్కరించాలని దశల వారిగా ఉద్యమాలు చేస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడంతో ఈనెల 25 నుంచి నిరవధిక సమ్మె చేపడుతున్నట్లు జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లోని తహసీల్దార్లతో పాటు వైద్యాధికారులకు ఆశవర్కర్లు మంగళవారం సమ్మె నోటీస్ అందజేశారు. ఆశవర్కర్లకు రూ.18వేల వేతనం ఇవ్వాలని కోరారు. ఆంధ్రప్రదేశ్, కేరళ రాష్ట్రాల మాదిరి జీతాలు చెల్లించాలని విన్నవించారు.

-సాక్షి, నెట్‌వర్క్

చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ



కోడేరు: మండలంలోని నాగులపల్లిలో బీజేపీ జిల్లా అధ్యక్షులు ఎలేని సుధాకర్‌రావు చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని కొనియాడారు. కార్యక్రమంలో రవి, రాములు, సోమనాథ్, ఆది కొమ్ము దానయ్య, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ పాలనలో దళితులకు రక్షణ కరువు

తెలకపల్లి: బీజేపీ పాలిత రాష్ట్రాల్లో దళితులకు రక్షణ కరువైందని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పులిజాల పరుషరాములు అన్నారు. మండళవారం మండల కేంద్ర ఆ సంఘం జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. దళిత, గిరిజనులకు 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించాలన్నారు. ఈ నెల 20వ తేదీ నుంచి 25 వరకు విద్యుత్ కార్యాలయాల వద్ద అదేవిధంగా 28, 29న జిల్లా విద్యుత్ కార్యాలయాల వద్ద ధర్నా నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అంతటి కాశన్న, నందిపేట భాస్కర్, అశోక్, జగన్, కురుమయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

కళ్లకు గంతలు కట్టుకొని నిరసన



సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అంగన్‌వాడీ టీచర్లు చేపట్టిన నివరవధిక సమ్మె తొమ్మిదోరోజు మంగళవారం కొనసాగింది. ఇందులో భాగంగా అంగన్‌వాడీ టీచర్లు కళ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలిపారు. అనంతరం అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు.¯లకపల్లిలో చెవులో పువ్వులు పెట్టుకొని నిరసన తెలిపారు.

-సాక్షి, నెట్‌వర్క్